మెట్టలో ఖరీఫ్ ఆలస్యం

- ఇప్పటికీ నమోదుకాని సాధారణ వర్షపాతం
- ఆలస్యమవుతున్న సాగు పనులు
- భారీ వర్షంతో ఉపశమనం



తుని నియోజకవర్గంలో నాట్లు వేయని సాగు భూములు

తుని రూరల్: తొలకరి ప్రారంభమై ఆరు వారాలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు పడడం లేదు. దీంతో మెట్ట ప్రాంతంలో ఖరీఫ్ సాగు ఆలస్యమవుతోంది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఒకమోస్తారు వర్షాలే కురిశాయి. వ్యవసాయశాఖ తుని సబ్‌డివిజన్‌లో అధికశాతం రైతులు వర్షాధారంగానే సాగు చేస్తున్నారు. ఏలేరు, పంపా, తాండవ రిజర్వాయర్లతో పాటు పుష్కర, పీబీసీ జలాలు కొన్ని గ్రామాల పరిధిలో భూములకు చేరుతాయి. సబ్‌డివిజన్ పరిధిలో తుని, కోటనందూరు, తొండంగి, శంఖవరం, రౌతులపూడి మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో 76 వేల ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ఇందులో 32 వేల ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరిసాగు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన శాశ్వత నీటి వసతులు లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు వర్షాధారంపై ఆధారపడుతున్నారు. దీంతో ఏటా ఖరీఫ్ నాట్లు ఆలస్యమవుతున్నాయి.

చెరువుల్లో కానరాని జలకళ

జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ మొదలయినప్పటికీ ఆశించిన స్థాయిలో తొలకరి వర్షాలు కురవలేదు. సాగునీటి చెరువులు నిండలేదు. తుని మండలంలోనే 75 చెరువులు ఉండగా 60 చెరువుల్లో కనిష్ట స్థాయిలో జలాలు లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తుని, కోటనదూరు, రౌతులపూడి మండలాల్లో సాధారణ వర్షపాతాలు నమోదు కాలేదు. శంఖవరం మండలంలో అత్యల్పంగా వర్షపాతం నమోదైంది. తొండంగి మండలంలో సాధారణ వర్షపాతం 169.8 కాగా వర్షపాతం 175.4 ఎంఎంగా నమోదయ్యాయి.

రేపటి నుంచి నీటి విడుదల

ఈ నెల 15 నుంచి పంపా రిజర్వాయర్ నుంచి 25 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్టు ఆయకట్టు రైతుల సమావేశంలో ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. 103 అడుగల నీటి నిల్వ సామర్థ్యం గల పంపాలో 99.20 అడుగుల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ నీటి నిల్వలు ఖరీఫ్‌కు పూర్తి స్థాయిలో సరిపోవు. వర్షాలు కురవకపోతే పుష్కర నీళ్లనైన పంపాకు మళ్లించాల్సి ఉంది. తాండవ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 380 అడుగులు. ప్రస్తుతం 369 అడుగుల నీటి నిల్వలు ఉన్నాయి. ఆయకట్టుకు నిరంతరంగా విడుదల చేస్తే 40 రోజుల వరకు నీరు అందించగలమని అధికారులు పేర్కొన్నారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిస్తే నీటి నిల్వలు పెరుగుతాయి. పుష్కర నీటి విడుదల తేదీని అధికారులు ప్రకటించాల్సి ఉంది.

వాన జోరు.. అన్నదాత హుషారు

తొండంగి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. గ్రామాల్లోని చెరువుల్లో నీరు చేరడంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. అన్నదాతలు హుషారుగా సాగు పనులు చేపట్టనున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, తీర గ్రామాల్లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఐదు మండలాల్లో నమోదైన వర్షపాతం

మండలం	సాధారణ వర్షపాతం (మిల్లీ మీటర్లలో)	నమోదైన వర్షపాతం (మిల్లీ మీటర్లలో)
తుని	188.5	133.7
కోటనందూరు	121.7	80.1
రౌతులపూడి	184.7	131.3
శంఖవరం	184.7	64.2
తొండంగి	169.8	175.4

నారు మడి వేశాను

ఇప్పటివరకూ ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. ఆలస్యమైన వర్షాలు కురిసి చెరువులు నిండుతాయి. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో ఇప్పటికే నారు వేశాను. చెరువులో వరదనీరు చేరితే నాట్లు వేస్తాను.

– కె.లోవరాజు, రైతు, దొండవాక

అందుబాటులో ఎరువులు, పురుగు మందులు

ఈ ఏడాది కాస్త ఆలస్యమైనా సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నీటి లభ్యతను గుర్తించి సాగు పనులు చేపట్టండి. ఆర్‌బీకేల్లో విత్తనాలు, ఎరువులు అందుబటులో ఉంచాం. నీటి వసతుల్లేని రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి.

– సుంకర బుల్లిబాబు, ఏడీఏ, తుని

కరోనా కష్టకాలంలో ఆదుకున్నారు



ప్రపంచ దేశాలను వణికించిన కరోనా కష్టకాలంలో వలంటీర్లు ప్రాణాలకు తెగించి సేవలు అందించారు. నాకు 2020లో కరోనా వచ్చింది. కుటుంబ సభ్యులు సైతం భయపడే రోజులవి. అటువంటి పరిస్థితుల్లో వలంటీర్ సత్యనారాయణ మానవత్వంతో ఆలోచించి ధైర్యంగా మా ఇంటికి వచ్చి మందులు, నిత్యావసర సరుకులు అందించాడు. కొంత కాలానికి కోలుకుని ఆరోగ్యంగా ఉన్నాను. ఇప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను.

– అడిగర్ల అప్పలనాయుడు, కేఓ మల్లవరం తుని మండలం

సొంత బిడ్డలా ఆసుపత్రికి వచ్చి..



నేను కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మంచాన పడ్డాను. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రిలో చేరాను. ఆ సమయంలో ఒకటో తేదీ వచ్చింది. పింఛన్ తీసుకునేందుకు మా ఊరు రాలేని స్థితి. దూరాభారాన్ని లెక్కచేయకుండా వలంటీర్ షేక్ నవగజ్ వల్లి కేజీహెచ్‌కు వచ్చి పింఛన్ డబ్బు అందించాడు. ఆ రోజు నా సొంత బిడ్డలా అనిపించాడు.

– షేక్ మహబూబ్ సుభానీ, తాళ్లూరు, తుని మండలం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- సిరిపురంలో గడపగడపకూ మనప్రభుత్వం



సిరిపురంలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

ఏలేశ్వరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని సిరిపురంలో గురువారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంజగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే 99 శాతం ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కాల లక్ష్మణరావు, అడపా పార్థసారథి, పీతల నూకరాజు, పసల నాగేశ్వరరావు, యల్లపు విష్ణు, మజ్జూరి సూర్యనారాయణ, సోము సూరీడు, సామంతుల చిన్నారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై కిశోర్

శంఖవరం: అన్నవరం ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి.కిశోర్ గురువారం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే స్వగ్రామం శంఖవరంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



పి.రాజేష్



పి.అక్షయ



కె.శ్రావ్య



గంగా మహేశ్వరి



సత్య దుర్గ శ్రావ్య

తుని రూరల్: మండలంలోని హంసవరం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు పి.అక్షయ, పి.రాజేష్ ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి.పద్మజ గురువారం తెలిపారు. ఎస్.అన్నవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.శ్రావ్య, కె.కుసుమ, కె.మధులత ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మజ, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు విద్యార్థులకు అభినందించారు.

ఇద్దరు విద్యార్థుల ఎంపిక

శంఖవరం: స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఎంఈవో ఎస్‌వీ వెంకటరమణ తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన కర్నాటి గంగా మహేశ్వరి, రేలంగి సత్య దుర్గ శ్రావ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు వివరించారు. ఎంపికైన విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థి ఎంపిక

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గరగ శ్రీరామ్ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. పదో తరగతి పరీక్షల్లో 576 మార్కులతో మండల స్థాయిలో రెండో స్థానంలో నిలిచిన శ్రీరామ్‌కు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు లభించింది.

పవన్ కల్యాణ్ వాల్‌పోస్టర్ల దహనం

రౌతులపూడి: గ్రామ వలంటీర్ వ్యవస్థపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఎస్.పైడిపాల సచివాలయం వద్ద వలంటీర్లు ఆందోళన చేశారు. పవన్ కల్యాణ్ వాల్ పోస్టర్లను దహనం చేశారు. వలంటీర్లకు పవన్‌కల్యాణ్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జోరువాన సైతం లెక్క చేయకుండా నిరసన తెలిపిన గ్రామ వలంటీర్లకు జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం మద్దతు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాయి ప్రసాద్, పారేపల్లి శ్రీరామకృష్ణ, గొల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

కోటనందూరు: జగనన్న కాలనీల్లోకి ప్రవేశించేందుకు వీలుగా కల్వర్టులు మంజూరు చేయాలని ఎంపీపీ లగుడు శ్రీనివాసు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై తనిఖీ నిర్వహించింది. పంచాయతీల వారీగా ఆడిట్ వివరాలను వెల్లడించారు. ఈ తనిఖీలో అవకతవకలకు సంబంధించి సిబ్బందికి రూ. 1000 అపరాధరుసుం, రూ.9,863 రికవరీకి ఆదేశించారు. ఉపాధి హామీ కాకినాడ జిల్లా అంబుడ్స్‌మెన్ జ్యోతి, ఏపీడీ రమేష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ, ఎస్‌ఆర్పీ చిరంజీవి అప్పారావు, ఏపీఓ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గర్భిణులకు మెరుగైన సేవలందించాలి

కోటనందూరు: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించాలని ఎంపీపీ లగుడు శ్రీనివాసు సూచించారు. టీజే నగరం అంగన్‌వాడీ కార్యకర్తగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చిటికెల శ్రావణి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో విధినిర్వహణలో మంచి సేవలందిస్తానన్నారు. సర్పంచ్ సుర్ల రాంబాబు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు పెద్దిర్సి రమేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రాంతి పథం ఇన్‌చార్జి ఏపీఎంగా సూర్యకుమారి



రౌతులపూడి: మండల వైఎస్సార్ క్రాంతి పథం ఇన్‌చార్జ్ ఏపీఎంగా సూర్యకుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె ప్రస్తుతం కోటనందూరు ఏపీఎంగా కొనసాగుతున్నారు. డీఆర్‌డీఏ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌతులపూడి ఇన్‌చార్జ్ ఏపీఎంగా బాధ్యతలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ఏపీఎంగా పని చేసిన సరస్వతి ఇక నుంచి సీసీగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. బ్యాంకు రుణాలు, శ్రీనిధి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వెలుగు రుణాలను రికవరీ చేసి సంఘాల ఆర్థికాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మిగిలి ఉన్న సీట్లను రెండో విడత కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించినట్టు జగ్గంపేట ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్‌ఆర్‌ఆర్ కృష్ణన్ గురువారం తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని: స్థానిక జీఎన్‌టీ రోడ్డులోని ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఈఈ కె.రత్నాలరావు గురువారం తెలిపారు. సాయినగర్, ఎంఆర్ పేట, శ్రీరామాసెంటర్, గొల్ల అప్పారావు సెంటర్, నక్కిన వీధి, చేపల మార్కెట్, గరువీధి తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని ఆయన కోరారు.

పాముకాటుకు వ్యక్తి మృతి

తొండంగి: పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై ఎస్.రవికుమార్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన మేడిశెట్టి సత్యనారాయణను బుధవారం తన ఇంటి ప్రాంగణంలో పాము కరిచింది. అతడిని కుటుంబ సభ్యులు సమీపంలోని పీహెచ్‌సీకి తీసుకెళ్లగా అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీనిపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ వివరించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- కృష్ణవరంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



పాత కృష్ణవరంలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చంటిబాబు

కిర్లంపూడి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కృష్ణవరంలో పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.61.18 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే చంటిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొరకపూడి వీర అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల ద్వారా ప్రజలు, రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్‌ను ఆశీర్వదించండి

కిర్లంపూడి: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కోరారు. మండల పరిధిలోని కృష్ణవరంలో గురువారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఎమ్మెల్యే ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా ? అని ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, గొరకపూడి గోపీనాథ్, దోమాల గంగాధర్, చదలవాడ బాబీ, పెంటపాటి తాతాజీ, దోమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

శంఖవరం: నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సూక్ష్మ సేద్యం అధికారి జీవీవీ ప్రసాద్‌రావు రైతులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం (ఏపీఎంఐపీ) ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల క్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. బిందు, తుంపర సేద్యం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఇంట్లోకి వర్షపు నీరు

గండేపల్లి: మండల వ్యాప్తంగా గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. మండలంలోని నీలాద్రిరావుపేటలోని ఓ ఇంట్లోకి వర్షపు నీరు ప్రవేశించడంతో ఆ ఇంట్లో నివాసం ఉంటున్న వృద్ధురాలు కందుల అమ్మాజీ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్ తక్షణమే జేసీబీ సహాయంతో సమీపంలో గల కాలువలోని పూడిక తొలగించడంతో వర్షపు నీరు బయటకు పోయింది.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయం వద్ద విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన శ్రీరామ వేంకట దుర్గా కోలాట మండలి సభ్యులు గురువారం ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. 50 మంది సభ్యులు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి, కాళ్లకు గజ్జెలు కట్టి కోలాటం ప్రదర్శించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

శంఖవరం: బాల్య వివాహాలను అరికట్టాలని ప్రత్తిపాడు సీఐ కిషోర్‌బాబు సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో సీడీపీఓ పద్మావతి అధ్యక్షతన గురువారం అంగన్‌వాడీ సిబ్బందికి డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను సీఐ వివరించారు. కార్యక్రమంలో అన్నవరం ఎస్సై వి.కిశోర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

తుని: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని తుని పట్టణ సీఐ ఎం.నాగ దుర్గారావు కోరారు. స్థానిక గవరపేటలో కౌన్సిలర్ కర్రి శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం వారాధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ, వ్యాపార వృత్తుల్లో బీజీగా ఉండి పిల్లల నడవడికను గమనించక పోతే చెడు వ్యాసనాలకు బానిసలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రమదాల నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పేదలకు రక్ష.. జగనన్న సురక్ష

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- గ్రామాల్లో ఉత్సాహంగా 'జగనన్న సురక్ష'



ప్రత్తిపాడులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



కృష్ణవరంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రత్తిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రక్షణగా మారిందని ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. ప్రత్తిపాడు లయన్స్‌క్లబ్ కమ్యూనిటీ హాలు ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామిశెట్టి చినబాబు, ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రమణ, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు, తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

అన్నవరం: గ్రామ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తున్న గ్రామ వలంటీర్లను మహిళా అక్రమ రవాణాదారులుగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విమర్శించడం దారుణమన్నారు. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలతో వలంటీర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం 175 మంది దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అన్నవరం సర్పంచ్ ఎస్ కుమార్ రాజా, శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు, వైస్ ఎంపీపీ ధారా వేంకటరమణ, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కిర్లంపూడి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు. మండల పరిధి కృష్ణవరంలో గురువారం సర్పంచ్ గొరకపూడి వీర అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటిబాబు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు దోమాల గంగాధర్, గొరకపూడి వెంకట్రావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గోపినాథ్, చదలవాడ బాబీ, భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

తుని: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువత అధ్యక్షుడు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలు అన్నారు. స్థానిక 9వ వార్డు సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 12, 17, 18 వార్డులకు చెందిన లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు.

పేదలకు అండగా..

కోటనందూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ నాయకుడు గర్సింగు దొరబాబు అన్నారు. స్థానిక గ్రామసచివాలయం-2 వద్ద గురువారం సర్పంచ్ గర్సింగు శివలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు అధికారులతో కలిసి దొరబాబు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కారం

తుని రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తేటగుంట సర్పంచ్ అత్తి నాగరాజు అన్నారు. తేటగుంటలో గురువారం ఎంపీడీఓ పి.రవికుమార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామంలోని దరఖాస్తుదారులకు అధికారులు వివిధ ధ్రువపత్రాలను జారీ చేశారు.

జగనన్న సురక్షతో అన్ని వర్గాలకు మేలు

రౌతులపూడి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం అన్నారు. మండలంలోని ఎస్.పైడిపాలలో గురువారం ఎంపీడీఓ ఎం.గోవింద్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు చినదివాణం ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందించారు.

ఏలేశ్వరం: పట్టణంలోని 5వ సచివాలయం పరిధి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కొండలరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను కమిషనర్, అధికారులు అందజేశారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

జగ్గంపేట: అర్చకులకు వంశపారంపర్య హక్కులు, జీతాలు పెంపు, వయోపరిమితి పెంపు లాంటి ఎన్నో ప్రయోజనాలు కల్పించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం, అర్చక పురోహిత విభాగం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. జగ్గంపేటలో బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర కార్యదర్శి మామిళ్ల పల్లి అయ్యప్ప ఇంటికి వచ్చిన ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కలసపాటి లక్ష్మీనారాయణ, నేతలు విజయబట్టర్, రవికిరణ్, సూరిబాబు సుందరం తదితరులు ముఖ్యమంత్రి జగన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విశాఖ శ్రీశారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడి

ప్రత్తిపాడు రూరల్: ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం ఎలెజర్ అన్నారు. మండలంలోని రాచపల్లి రమణాశ్రమంలో 50 డ్రమ్ములతో బయో ఇన్పుట్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. జీవామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు.